విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, ఆగస్టు 2025

అధికారుల అండతో ఎమ్మెల్యే బావమరిది బహిరంగ అవినీతి

రిజిస్ట్రార్ రమణారావును సస్పెండ్ చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం : అధికారుల అండతో అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బావమరిది బహిరంగ అవినీతికి పాల్పడ్డాడని, అందుకు బాధ్యులైన రిజిస్ట్రార్ రమణారావు వెంటనే విధుల నుండి తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు నగర సహాయ కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ... అనంతపురం సాయి నగర్ ఆరవ క్రాస్‌లో ఉన్న ఆస్త్ర హాస్పిటల్ భవనాన్ని బోనాల సుమీయ బోనాల షరీఫ్‌లు మార్చి 26, 2024 నం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, కొనుగోలు అనంతరం ఆ భవనం కరెంట్ బిల్లులు, మునిసిపల్ రికార్డులు, అలాగే మ్యాక్స్ సొసైటీ బ్యాంకులో రూ.85 లక్షల రుణం కూడా వారి పేరుమీద మంజూరైనట్లు తెలిపారు. అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు కాసుల ఆశతో నిబంధనలకు విరుద్ధంగా, అదే ఆస్తిని మళ్లీ మే 3, 2025న కుంటిమద్ది శివ పేరుమీద డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్టు వెల్లడించారు. ఇది బహిరంగ అవినీతి చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు.

గత ప్రభుత్వ కాలంలో ఐఏఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అవినీతికి పాల్పడి ఈ రోజు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారనీ, అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతపురం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుడు బావమరిది అశోక్ చేతిలో రిజిస్ట్రేషన్ కార్యాలయం నడుస్తున్నది అన్న అనుమానం ప్రజల్లో పెరుగుతోందని ఆరోపించారు. ఈ అక్రమ డబుల్ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ అవినీతిలో పాలుపంచుకున్న రిజిస్ట్రార్ రమణారావు సంబంధిత సిబ్బందిని విధుల నుండి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరంలో ఇటువంటి డబుల్ రిజిస్ట్రేషన్లు మళ్లీ జరగకుండా ఉన్నతాధికారులు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. అవినీతిని ప్రోత్సహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. అనంతరం రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న ఉన్నతాధికారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారి స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పద్మావతి, కార్యవర్గ సభ్యులు లింగామయ్య, నగర సహాయ కార్యదర్శులు రమణ,నగర కార్యవర్గ సభ్యులు అల్లిపీర, ఏల్లుట్ల, నారాయణస్వామి, చందుభాష, ఖాజాగౌశల్ వార్, జానకి, యశోదమ్మ, వరలక్ష్మి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్, మంజునాథ్, మున్న, సుందరరాజు, ఆచారి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌కు శ్రీకారం చుట్టిన సీఎం

ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా అనంత కార్యాచరణకు సిద్ధం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పాత పరిపాలన భవనంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్గా బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కును ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్,అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించే కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య హాజరయ్యారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్‌ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విధంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఏఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేనివారు కూడా చేయడం ఎంతగానో స్ఫూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన కొత్త కొత్త ఆలోచనలు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్‌గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయులు ఉన్నాయని, ఈ ఇన్నోవేషన్ హబ్‌కు డైరెక్టర్‌గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురం కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్‌రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్‌రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనే యులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్ర మౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్ పాల్గొన్నారు

కనీస కరువు భత్యం ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడిపత్రి : ఈపీఎస్95 పెన్షనర్లకు కనీస కరువు భత్యం రూ.7500లు ఇవ్వాలని ఎన్ఏసి పెన్షనర్ల సంఘం కేంద్ర కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శ్రీలక్ష్మి కర్వాడి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామం, ఆంజనేయ స్వామి ఫంక్షన్ హాల్లో ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం (ఈపీఎస్95), ఎన్ఏసి, ఎన్టీసీ పెన్షనర్ల సంఘాల, ఎర్రగుంటపల్లి కాటన్ మిల్ కార్మికుల ఆధ్వర్యంలో తాడిపత్రి ప్రాంత ఈపీఎస్95 పెన్షనర్ల సంఘం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎన్ఏసి పెన్షనర్ల సంఘం కేంద్ర కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శ్రీలక్ష్మి కర్వాడి, వైస్ ప్రెసిడెంట్ ఎన్.ప్రసాద్ రావు, సుధాకర్, సెక్రెటరీ సుబ్బయ్య జిల్లా ప్రెసిడెంట్ ఎన్.రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ భార్య, భర్తలకు వైద్య సదుపాయం కల్పించాలని, కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వృద్ధులకు, వికలాం గులకు సామాజిక పెన్షన్ 4వేలు పంపిణీ చేస్తున్నారు. కానీ తాము ఈపీఎస్ 95 స్కీంలో ఉండడం వల్ల సామాజిక పెన్షన్‌కి అనర్హులమయ్యాము. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కనీస కరువు భత్యం పెంచుతామని హామీ ఇచ్చారు. న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి కాటన్ మిల్ కార్మికులు డి.నాగప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దోమ కాటు ద్వారా పరాన జీవులు మానవులకు మలేరియా వ్యాధిని వ్యాపింప చేస్తాయి అని ప్రపంచానికి తెలియజేసిన సర్ రోనాల్డ్ రాస్ గురించి స్మరించుకున్నారు. రాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, ఇంచార్జ్ డెమో త్యాగరాజు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హెచ్ఈఈఓ నాగరాజు, డిప్యూటీ హెచ్ఈవో గంగాధర్, మలేరియా కార్యాలయం విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, రమేష్,సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్రారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

23న ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాల, అనంతపురం ఆధ్వర్యంలో సీఈఏటీ పూల్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ శనివారం ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో జరుగనుందని ప్లేస్‌మెంట్ డీన్ డా.సి.భాను కిరణ్ తెలిపారు. బీఎస్సీ, బీసీఏ అన్ని విభాగాల 2022 నుండి 2025 వరకు ఉత్తీర్ణులైన విద్యార్థి, విద్యార్థినులు పాల్గొనవచ్చుని పేర్కొన్నారు. ఎంపిక ఆన్‌లైన్ పరీక్ష, ముఖాముఖి ఇంటర్వ్యూ జరగనుంది. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.3 లక్షల వేతనం ఉంటుందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.రాఘవేంద్ర ప్రసాద్ కోరారు.

పింఛను అభ్యంతరాలపై అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలో వివిధ గ్రామాల్లో దివ్యాంగ పింఛను పొందుతూ ఇటీవల నిర్వహించిన సదరం పునఃపరిశీలన శిబిరంలో అనర్హులుగా తేలినవారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో రాత పూర్వకంగా వివరాలు తెలియజేయాలని బొమ్మనహల్ ఎంపీడీవో విజయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలను పింఛను పోర్టల్లో నమోదు చేసి తిరిగి వైద్య పరీక్షలకు పంపుతామన్నారు

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల : ఒంగోలులో ఆగస్ట్ 23 24 25 తేదీలలో జరుగనున్న 28వ రాష్ట్ర రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను గార్లదిన్నె సీపీఐ మండల కార్యాలయ ఆవరణలో శింగనమల సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్నప్ప యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. మహాసభలకు అనంతపురం జిల్లా నుండి 500 మంది జనసేవాదళ్, రెడ్ షర్ట్ వాలంటీర్స్ పాల్గొంటారని తెలిపారు. వారితోపాటు 63 మంది ప్రతినిధులు రాష్ట్ర మహాసభలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు .కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యానికి పాతర వేస్తోందని మండి పడ్డారు. దొంగ ఓట్లు, దొంగ నోట్ల రాజ్యం ప్రస్తుతం దేశంలో నడుస్తోందని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు ఆయుధంగా ఇచ్చిన ఓటు హక్కును రద్దు చేస్తున్నారన్నారు. దొంగఓట్ల వ్యవహారంపై దేశమంతా చర్చ జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు, పవన్, జగన్‌లు దీనిపై స్పందించక పోవడం శోచనీయమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా విస్తృతంగా చర్చ జరుగు తోందని, కానీ చర్చలేని రాష్ట్రంగా ఏపీ నిలిచిందని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లపై స్పందించకుండా పులివెందులలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. జాతీయ ఎన్నికల కమీషన్ కూడా బీజేపీతో లాలూచీ పడిందని, సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటే గాని ఓటర్ లిస్టు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ గార్లదిన్నె మండల కార్యదర్శి రాముడు, శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, గార్లదిన్నె మండల సహాయ కార్య దర్శి రామకృష్ణ, ఓబన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల : ఒంగోలులో జరుగుతున్న సీపీఐ 28వ రాష్ట్రమహాసభల గోడపత్రికలు పుట్లూరు మండల కేంద్రంలో సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య బుధవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూపర్-6 హామీలన్ని ఖచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తూ అదేవిధంగా ఆడబిడ్డ నిధి పథకం కింద మహిళలకు ఇస్తామన్న 1500 రూపాయిలు, నిరుద్యోగ భృతి 3 వేలు కూడా అమలు జరపాలని డిమాండ్ చేశారు, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్న పోరాటాన్ని స్తామన్నారు. మహాసభలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు, సి.పెద్దిరాజు, బాలు, పెద్దన్న, దావీద్, నడిపి నారా యణ, దేవుడు, వెంకటరమణ, రమేష్, నరసింహ పాల్గొన్నారు.

బీజేపీకి తొత్తుగా ఎన్నికల కమిషన్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: దేశంలో జాతీయ ఎన్నికల కమిషన్‌పై ప్రజలలో విశ్వాసం సన్నగిల్లిందని, ఎన్నికల కమిషన్ బిజెపికి తొత్తుగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు ఆరోపించారు. బుధవారం కళ్యాణ దుర్గంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఓంకార్ సహాయ కార్యదర్శి బుడెన్ మండల సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తో కలిసి సిపిఐ 28వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఆలం నవాజ్ ఎన్నిక

జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.ఫిరోజ్ అలీ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.నబి రసూల్



విశాలాంధ్ర-గుంతకల్లు: కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గా గుంతకల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన షేక్ అలం నవాజ్ తో పాటు యం. ఫిరోజ్ అలీ ఖాన్, అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి గా పి. నబిరసులకు నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలోనే ఆయన ప్రజదరణ పొందుతూ ముందుకు సాగడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతోనే రాష్ట్రంలో వైయస్ షర్మిల రెడ్డి ఏపీ సిసి అధ్యక్షులు నియామకం అయిన తర్వాత అన్ని జిల్లాల్లో తిరుగుతూ జిల్లాల వారీగా బలోపేతం చేయడమే ప్రధాన కారణంగా భావించి మాకు ఈ నియమ పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయం అన్నారు.

పాత విధానంలోనే డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా ప్రకటించాలి

● ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

విశాలాంధ్ర బ్యూరో-అంతపురం: డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా పాత విధానంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తుంది. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.కుల్లాయి స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీఎస్సీ టీచర్ల నియామకాల విషయంలో ఈసారి కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం సరైంది కాదని వాటి కారణంగా ఎవరికి లబ్ధి చేకూరుతుందని ప్రశ్నించారు. కొత్త విధానంలో అర్హత పొందిన అభ్యర్థులకు వారి సెల్‌ఫోన్లకు సందేశం రావడం జరుగుతుంది. సందేశం వచ్చినవారు వెరిఫికేషన్ కి వెళ్ళండి అని తెలిపారు. ఇది సరైంది కాదు అనేది నిపుణుల ఆలోచనన్నారు. దొంగ చాటున అభ్యర్థుల జాబితా దాచి పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. లంచాల కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. గతంలో డీఎస్సీ ఫలితాలు విడుదలు చేసిన తరువాత మెరిట్ లిస్ట్ ఏ కేటగిరీకి ఎన్ని పోస్టులు ఉన్నాయి ఎన్ని మార్కుల వరకు ఆగిపోతుందని కటాఫ్ ఇచ్చేవారు ఈసారి డీఎస్సీ నియామకంలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారులు అలా చేయడం లేదని.. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో విద్యాశాఖ ఇచ్చిన లింకు ద్వారా ఎన్ని మార్కులు వచ్చాయి తెలుసుకున్నారు. దీంతో ఏ సబ్జెక్టులో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయి ఎవరికి ఎక్కువ వచ్చాయి ఇప్పటికీ అభ్యర్థులకు తెలియడం లేదు. దీంతో ప్రభుత్వం జిల్లాల వారీగా మెరిట్ లిస్ట్ విడుదల చేస్తే అప్పుడు ఏఏ కేటగిరీలో ఎన్ని మార్కులు వచ్చి ఉంటే పోస్ట్ వస్తుందో అభ్యర్థులకు సులువంగా తెలుస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిర్ణయం మేరకు డీఎస్సీ వచ్చిన టాపర్ల మెరిట్ లిస్ట్ కట్ ఆఫ్ వివరాలు విడుదలు చేయడం లేదు.అర్హత పొందిన అభ్యర్థులకు వారి సెల్ ఫోన్‌లకు సందేశం వస్తాయని తెలిపారు. దీనివల్ల మెరిట్ జాబితాలో అవినీతి అక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందని లంచాలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చే అవకాశం కూడా జరుగుతుందని తక్షణమే ఇలాంటి నిర్ణయాన్ని రద్దుచేసి డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా పాత విధానంలోనే విడుదల చేయాలని డిమాండు చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు నందకిషోర్, అపాన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణంపై ఆరా తీసిన ఎమ్మెల్యే..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి పథకం గురించి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మహిళలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం బ్రాహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్సు వెళ్తుండగా బస్సు ఎక్కి ఉచిత ప్రయాణం ఎలా ఉంది అంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు మహిళలను అడిగారు. దీనికి బదులుగా బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు కూటమి ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తోందని, చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామ టీడీపీ నాయకులు వెంకటేశులు, తదితరులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సురేంద్రబాబు జాతరకు హాజరయ్యారు. ఇదే గ్రామంలో జాతరకు బీజేపీ నాయకుడు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు.

దివ్యాంగుల పెన్షన్లలో అర్హులకు అన్యాయం జరగదు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

విశాలాంధ్ర-శింగనమల: వికలాంగుల పెన్షన్ల విషయంలో అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగదని హామీ ఇస్తున్నానని, కొంతమంది అర్హులైన వారి పెన్షన్లు పొరపాటున ఆగిపోయినట్లు మా దృష్టికి వచ్చిందని, వారు ఆందోళన చెందనవసరం లేదన్నారు. వారి సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి, తగిన న్యాయం చేస్తామన్నారు. కొందరు వికలాంగులు అనర్హులైన వారికి వయస్సు 60 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయబడును, ఇంకనూ అనర్హుల్లో కొంతమంది వితంతువులు ఉన్నారు వారికి కూడా త్వరలోనే అవకాశం కల్పిస్తారు, ఎవరైతే అనర్హతలో ఉండి వృద్ధాప్య పెన్షన్ కి అర్హులో అటువంటివారు రివెరిఫికేషన్ కి వెళ్ళనవసరం లేదు, 18 సంవత్సరాలున్న దివ్యాంగులైన పిల్లల పెన్షన్లు తాత్కాలికంగా నిలుపుదల చేయడమైనది కనుక ప్రస్తుతానికి వీరికి నోటీసులు ఇవ్వరు.ఈ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రభుత్వం కేవలం అనర్హులను తొలగించడానికి మాత్రమే చేపట్టారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మీ పెన్షన్ పొరపాటున ఆగిపోయిందని భావిస్తున్న వారు ఆందోళన చెందనవసరం లేదు,మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్జీ సమర్పిస్తే, మళ్లీ పరిశీలించి మీకు న్యాయం చేస్తారన్నారు

ఆలోచనలతో రండి.. పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగండి..

రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : ఆలోచనలతో రండి.. పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగాలని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రిజి స్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం జేఎన్టీయూ పాత పరిపాలన భవనంలో రతన్ టాటా ఇన్నోషన్ సెంటర్ ను సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించడం అనంత సుస్థిరా భివృద్ధి, ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో ఎదుర్కొంటున్న విభిన్న సమస్యల పరిష్కారానికి విద్యార్థుల ఆలోచనలు.. వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కాలనీల సమస్యలపై గళం వినిపించిన వార్డు సభ్యులు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇంచార్జ్ ఈవో శశికళ ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ ఉపసర్పంచ్ చంద్రమోహన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. తమ తమ కాలనీలలోని డ్రైనేజీ, వీధిలైట్లు, పారిశుధ్యంపై వార్డు సభ్యులు గళం వినిపించారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కాల యాపన చేస్తున్నారని, త్వరితగతిన విచారణ చేపట్టి దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఇకనుంచి గ్రామ పంచాయతీ నిధులు మంజూరు విషయమై పాలకమండలి సభ్యులతో చర్చించి మెజారిటీ సభ్యుల ఒప్పందం మేరకే బిల్లులు కానీ తీర్మానాల చేయాలని వినతిపత్రాన్ని ఇంచార్జ్ ఈవో శశికళకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది లక్ష్మేంద్ర, శ్రీనివాసులు వార్డు సభ్యులు తిరుపతి, శ్రీధర్, పరమేశ్వర్ రెడ్డి, నాగేంద్ర, బాల పెద్దయ్య, రామచంద్ర, శ్రీరాములు, లక్ష్మీదేవి, నాగభూషణం, పద్మావతి, సుధారాణి, సావిత్రమ్మ, పాల్గొన్నారు.

సివిల్ సప్లై గోదాము తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలో సివిల్ సప్లై గోదామును బుధవారం గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు తనిఖీ చేశారు. గోదాములో నిల్వ ఉన్న బియ్యం నాణ్యతను, నిత్యావసర వస్తువుల నిల్వను కూడా పరిశీలించారు. ఉరవకొండ సివిల్ సప్లై గోదాం నుంచి 172 రేషన్ షాపులకు ప్రతినెలా 9 వేల క్వింటాళ్ల బియ్యం, 600 క్వింటాళ్ల జొన్నలు 3108 కింటాళ్లు చక్కెర సరఫరా అవుతున్నట్లు స్థానిక గోదాం అధికారులు ఆర్డీఓకు వివరించారు. అర్హులైన వారందరికీ నరుకులు సక్రమంగా అందించాలన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ తహసీల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తహసీల్దార్ బోగన్న గౌడ్ పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: స్థానిక కె .ఎస్ .ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరేందుకు 20వ తేదీ నుంచి ఈనెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సి.సత్య లత బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బిఏ, బిఎస్సి, బీకాం కోర్సులు ఉన్నాయని చెప్పారు. ఇంటర్మీడియట్ హాల్ టికెట్ లేదా నంబర్, క్యాస్ట్ సర్టిఫికెట్, మెయిల్ ఐడి, ఫోన్ నంబరు,5. బ్యాంకు అకౌంట్‌తో లింక్ ఉన్న ఫోన్ పే లేదా గూగుల్ పే లేదా ఏటీఎం కార్డ్, ఆధార్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కాపీని తెచ్చివ్వాలని ప్రిన్సిపల్ సత్యలత విజ్ఞప్తి చేశారు.

యూరియాను సక్రమంగా అందించండి

విశాలాంధ్ర-కణేకల్లు : బ్రహ్మసముద్రం బెనకల్లు గ్రామాలలో రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీ కార్యక్రమాలను కనేకల్ తాహసిల్దారు బ్రహ్మయ్య, మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు పరిశీలించారు. రైతు సేవా కేంద్రానికి వచ్చిన యూరియా నిల్వ పంపిణీ చేస్తున్న విధానాన్ని గురించి రైతు సేవా కేంద్రం సిబ్బందితో చర్చించారు. రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. యూరియా అవసరమైన ప్రతి రైతుకు అందేలా చూస్తామని తెలిపారు

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రిజిస్టర్ కార్యాలయం: మహీంద్ర టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబయి, మహారాష్ట్ర-400 018

CIN - U65922MH2007PLC169791

మేము 20-11-2025 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మెర్జ్ కాబోవుచున్నవని తెలియజేయుచున్నాము

మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

మూసివేయు బ్రాంచి	మెర్జికాబోయే బ్రాంచి
బుచ్చిరెడ్డిపాలెం : మెయిన్ రోడ్డు, వినాయక గుడి, శేఖర్ రెడ్డి హాస్పిటల్ ఎదురు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524305	నెల్లూరు : మొదటి అంతస్తు, డి.నెం.16-11-886, అయ్యప్ప గుడి ఫ్లైవర్ బ్రిడ్జి దగ్గర బిల్డింగ్, మాస్టర్ కాలనీ మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004
గుంతకల్ : MRHFL, మొదటి అంతస్తు, డి.నెం:18-820/ఎ3, తిలక్‌నగర్ దగ్గర బిల్డింగ్ 60 అడుగుల రోడ్, గుంతకల్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515801	అనంతపూర్ : మొదటి అంతస్తు, సర్వే నెం.94/2, ప్లాట్ నెం.17, 18, 19, పంపేట డివిజన్, యం.జి.బి మెయిల్స్ బళ్ళారి రోడ్, మసీదు ఎదురు, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515004

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 2 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయుటమైనది ఖాతాదారులు అందరికీ తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జి చేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 21-08-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, ఆగస్టు 2025

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

డీఎస్పీ విజయ్ కుమార్

గంగిరెడ్డిపల్లిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఉత్తర్వుల మేరకు పుట్టపర్తి రూరల్ పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజలపై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు. ఎవరైనా గంజాయి, అక్రమ మద్యం, వంటివి విక్రయాలు చేసినా, గొడవలు పడినా పోలీసులకు దృష్టికి తీసుకురావాలన్నారు. అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సురేష్, ఎస్సైలు లింగన్న, కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-హిందూపురం: ఒంగోలులో ఈ నెల 23, 24, 25న నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హిందూర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద మహాసభల బహిరంగ సభ పోస్టర్లను బుధవారం పార్టీ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభలకు హిందూపురం పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ, రావుల వెంకయ్య, అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జె వి. సత్యనారాయణ తదితర జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిపిఐ సహాయ కార్యదర్శులు ఇస్మాయిల్, మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి.బాబు, నరసింహమూర్తి, జబీవుల్లా, చాంద్ బాషా, అన్సార్, సమివుల్లా, కమల్ భాష, జియా, జిలాన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమడగూరు: సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లను బుధవారం అమడగూరు మండల సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. నాయకులు రామాంజనేయులు,ఉప్పు పకీరప్పలు మాట్లాడుతూ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు రామాంజనేయులు, ఉప్పు పకీరప్ప, కిరణ్, నాగముని, రామాంజనేయులు, వెంకటరమణ, కృష్ణమ్మ, గంగులమ్మ, శివన్న,ఎన్. నాగరాజు, గంగాద్రి, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ కోసం ఉచిత హెల్ప్ లైన్ సెంటర్ ..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులోనున్న శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్‌పై అవగాహన లేని వారికి ఉచిత హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని.. కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇన్చార్జి రమేష్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్లు ఈనెల 20వ తేదీ నుండి నుండి ప్రారంభం అయ్యాయని, ప్రైవేటు వ్యక్తులచే దోపిడీకి అవకాశం లేకుండా, పూర్తి ఉచితంగా అడ్మిషన్ విధానం చెప్తూ, వారి అప్లికేషన్ ఆన్లైన్ చేస్తామని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9912679876 లేదా9052984089 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కరాటే విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్లో ఈనెల 14వ తేదీ జిల్లా కరాటే బుడో అకాడమీ విద్యార్థులు పుట్టపర్తి పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో కరాటే విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచారు. ప్రతిభ కనపరిచిన వారిలో గందోడి నాని ద్వితీయ స్థానాన్ని సాధించి, గుంటూరు స్టేట్ సెలక్షన్స్‌లో జరిగిన నాగార్జున యూనివర్సిటీ సెలక్షన్‌లో ఎంపికై వైయస్సార్ కడప స్పోర్ట్స్ స్కూల్లో ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థిని ప్రతిభను టిడిపి నాయకుడు సంధ రాఘవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 21న గందోడు నాని ప్రవేశం పొందనుందని తెలిపారు. కరాటే మాస్టర్ ఇనాయత్ భాష, నవ్య శ్రీ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ సీజన్-2 ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఘనంగా ప్రారంభమైంది. బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణలు పాల్గొన్నారు. డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి ధని జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం , టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, పాల్గొన్నారు.

ఉగ్రవాదుల సమాచారం అందించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణము, రూరల్ ప్రాంతాలలో పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లుగా లేదా ఉగ్రవాదానికి ప్రేరేపించే వ్యక్తులు ఎక్కడైనా అనుమానితులుగా కానీ కనిపిస్తే వెనువెంటనే ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్పీ రత్న ఆదేశాల మేరకు సమాచారము ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామన్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల సమాచారం తెలిపిన వారికి పోలీస్ శాఖ తరపున బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ. సెల్ నెంబర్ 9440796831 కు గాని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ.6305800 429కు గాని రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ. 9440796832 గాని సమాచారాన్ని అందించాలని తెలిపారు.

పనితీరు మార్చుకోవాలి ..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సచివాలయ సిబ్బంది పనితీరు సరిగా లేదని,నిర్దేశిత సమయంలో ప్రభుత్వం అప్పగించిన పనులు పూర్తి చేయడం లేదని డిఎల్ డివో వెంకటరత్నం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందితో సమావేశం సందర్భంగా సిబ్బంది పనితీరుపై విరుచుకుపడ్డారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ (పి ఏ ఐ 2.0)ని మండలంలోని 14 పంచాయతీలకు గాను 5 పంచాయితీలలో పూర్తిచేశాయని, 9 పంచాయితీలలో ఎందుకు పూర్తి చేయలేదని సిబ్బందిని నిలదీశారు. పని చేయని వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బలిజపల్లి పంచాయతీలో ఈ చలాన్ నిధులు ఎందుకు జమ లేదని ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా ముప్పై రెండు వేల రూపాయలు జమచేయలేదని, ఇలా అయితే పంచాయతీలకు నిధులు ఎలా సమకూరుస్తామని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు విధులు తమకే తెలియకపోతే ఇంకేం పని చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. .కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి,సిబ్బంది జాకవుల్లా,సురేష్, నాగేంద్ర సింగ్, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ డైరీల పంపిణీ ..

విశాలాంధ్ర-పెనుకొండ: బిసి సంక్షేమ శాఖా మంత్రి, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదివే విద్యార్థినీలకు డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరోనా సమయంలో పెనుకొండ నియోజకవర్గంలో ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, ప్రజల కోసం అన్నా క్యాంటీన్, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నెలసరి పౌష్టికాహారం, శ్రీ బాబాయ్య స్వామి ఊరుసు సందర్భంగా భక్తులకు అన్నదానం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆమె సొంత నిధులతో ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో గర్ల్ హై స్కూల్ ఎచ్.ఎమ్.శ్రీలత, ప్రధానోపాధ్యాయులు రామచంద్ర,ట్రస్ట్ సభ్యులు ద్వాక్రా రామాంజనేయులు, బాబుల్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, రమణమ్మ, గిరి, హనుమంతు , నాయకులు త్రివేంద్ర, రఘువీర పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో ని హిందూపురం డివిజనల్ సహకారాధికారి వారి కార్యాలయ ఉద్యోగుల తోపాటు సిబ్బంది పట్టణంలో బుధవారం ఉదయం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథి జిల్లా సహకార అధికారి శ్రీ ఆర్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిదని, దీనిని వినియోగించుకుని రహస్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. పీఐఓ. ఎన్.రాగ సుధా మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించుటకు సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. కార్యాలయ సూపరింటెండెంట్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలను కాపాడటంలో సమాచార చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐవోపీ. హెచ్.శ్రీరాములు, కార్యాలయ సిబ్బంది పద్మ, బి. అనుపమ, బి.చెన్నకేశవులు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ సీ.అమర్నాథ్ సహకార సంఘాల సీఈఓలు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి అక్రమ రవాణా ముఠా

- పది కిలోల గంజాయి, కారు స్వాధీనం
- పట్టణంలోని ప్రముఖ హొటల్ యజమాని సూత్రధారి

విశాలాంధ్ర-కదిరి టౌన్ : కదిరి పట్టణంలో గంజాయి కలకలం రేకెత్తిస్తోంది. పట్టణానికి చెందిన ప్రముఖ హొటల్ యజమాని గంజాయి వ్యాపారంలో సూత్రధారిగా ఉన్నట్లు సమాచారం. గత కొన్ని ఏళ్లుగా హొటల్ యజమాని గంజాయి వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మంగళవారం రాత్రి కదిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. కదిరి రూరల్ పరిధిలోని కొండమనాయుని పాలెం వద్ద మాటు వేసి, పుట్టపర్తి నుంచి కారులో గంజాయి ని రవాణా చేస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అందులో సుమారు పది కిలోల గంజాయి గుర్తించి, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న ఆరుగురు నిందితులను కూడా అదుపులోకి తీసుకొని, విచారణ చేపట్టారు. పోలీసు విచారణలో విస్తూ పొచే పలు అంశాలు బహిర్గతం అయ్యాయి. గత కొన్ని ఏళ్ల గా విశాఖపట్నం నుంచి పుట్టపర్తి మీదుగా బెంగళూరు వెళ్లే ట్రైన్ లో కొంతమంది వ్యక్తులు బిక్షగాళ్ళ రూపంలో ఉంటూ గంజాయిని రవాణా చేస్తున్నట్లు తెలిసింది. పుట్టపర్తిలో కొందరికి అందజేసి, తిరిగి వెళ్ళిపోతుంటారని సమాచారం. గంజాయి విక్రయ దారులు కదిరి, హిందూపురం, ధర్మవరం, పెనుకొండ ప్రాంతాలకు తరలించి వ్యాపార విస్తరణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదివరకు జిల్లా పోలీసులు సైతం సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. కర్ణాటక సరిహద్దు వైజాగ్ నుంచి ట్రైన్‌లో అదేవిధంగా వాహనాలలో గంజాయిని తరలించి అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం. కదిరి పట్టదానికి సంబంధించి ఒక ప్రముఖ హొటల్ యజమాని గత కొన్నేళ్ళు గా గంజాయి వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తూ, విద్యార్థులను, యువకులను లక్ష్యంగా చేసుకొని గంజాయి సామ్రాజ్యాన్ని నడుపుతున్నారు. వారి ద్వారా హైస్కూల్ స్థాయి నుంచి ఇంటర్, డిగ్రీ కళాశాల వరకు గల విద్యార్థులకు చేరవేస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కదిరి పట్టణంలోని హైస్కూల్, కాలేజీ, స్థాయి విద్యార్థులు గంజాయి వాడకం విస్తృతంగా ఉంటున్నది. పోలీసులకు కూడా సవాల్ గా మారింది. గంజాయి మత్తు కు అలవాటు పడిన విద్యార్థులు, యువకుల అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరిగిన అనేక సంఘటనలలో గంజాయి సేవికులే కీలకంగా ఉన్నట్లు పట్టణంలో చర్చ నడుస్తున్నది. తరచూ హైస్కూలు, కళాశాలలలో గొడవలు సైతం జరుగుతున్నాయని వీటికి మూలాలు విచ్చల విడి గంజాయి విక్రయాలే కారణంగా తెలుస్తోంది.. ఇటీవల కదిరి రూరల్ పరిధిలోని కాలసముద్రం గ్రామంలో కొంతమంది యువకులు గంజాయి మత్తులో ఇతర యువకులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మరి జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది.

అన్నదానం చేసిన విశాలాంధ్ర బ్యూరో చీఫ్ జయనందన్‌రెడ్డి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్థానిక కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్.ఎస్.జయ నందన్ రెడ్డి బుధవారం తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఆర్డిటి మండల ఏటీఎల్ కిష్టప్ప, సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఏటీ ఎల్ కిష్టప్ప సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక బ్యూరో చీఫ్ డాక్టర్ జయనందన రెడ్డి అన్నదాన కార్యక్రమం సంతోషకరమని అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు, జయనందన రెడ్డి తరచూ ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ అందరి మన్నలను పొందుతుండడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సిపిఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

జిల్లా మార్పుపై వస్తున్న వదంతులపై ఎమ్మెల్యే స్పందించాలి

హిందూపురానికి మారిస్తే ఊరుకునేది లేదు.. వైసీపీ నాయకులు..

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పుపై వస్తున్న బదంతులపైన ఎమ్మెల్యే స్పందించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డిఎస్ కేశవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పుట్టపర్తి కేంద్రంగా కాకుండా హిందూపురానికి మారుస్తున్నారని వదంతులు రావడంతో పుట్టపర్తిలోని వైసీపీ నాయకులు బాలకృష్ణ, సీఎం చంద్రబాబు నాయుడుపై మండిపడ్డారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సాధించిన జిల్లాను హిందూపురానికి తరలిస్తే కార్యాచరణ చేపడతామన్నారు. వైసీపీ జిల్లా కేంద్రాన్ని పుట్టపర్తి చేయడం జీర్ణించుకోలేక బాలకృష్ణ కావాలనే హిందూపురానికి తరలించకపోతున్నాడన్నారు. సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తిని కాకుండా హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. జిల్లా కేంద్రం మార్పుపై వదంతులు వస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడకపోవడం దారుణం అన్నారు. సత్యసాయిబాబా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వీరి ప్రవర్తన ఉందని మండిపడ్డారు. జిల్లా తరలించకపోయిన తర్వాత మాట్లాడి ప్రయోజనం లేదన్నారు. ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా తరలిపోకుండా పార్టీలకతీతంగా పనిచేయాలని, ర్యాలీలు, రాస్తారోకోలు, ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమని తెలిపారు. ఉద్యమాలు ఉదృతం చేస్తామని వైసిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, కన్వీనర్లు రవి నాయక్, ఈశ్వరయ్య, కేశప్ప, రమణ, లక్ష్మిరెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, అగ్రిగోల్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డి, కౌన్సిలర్లు పవన్ కుమార్, చెరువు భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై ఉద్యమించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ప్రజలందరూ ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ పురవీధులలో ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ వారం పైబడిన నీటి నిల్వలు తొలగించాలని, దోమతెరలు ఉపయోగించాలని, ఇంట్లలో దోమల మందు పిచికారి చేయిస్తే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చున్నారు. దోమల వలన మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. వైద్యులు, ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలు ప్రతిరోజు దోమల వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలకపాత్ర వహించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు హరి శ్రీనివాసులు సురేష్ నాయక్, సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ జయరాం నాయక్, ఏవో ఉదయ భాస్కర్, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి విద్యా బోధనతోనే అధిక ఉత్తీర్ణత

విశాలాంధ్ర-ధర్మవరం: మంచి విద్యా బోధనతోనే అధిక ఉత్తీర్ణతా శాతం లభిస్తుంది అని అక్కడ మీకు మానిటరింగ్ ఆఫీసర్ సలీం బాషా పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న విద్య, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ఐఐటి, నీట్, విద్యాశక్తి తరగతుల గురించి ఆరా తీశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. అనంతరం మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చాలాచోట్ల తక్కువ రిజల్ట్ వచ్చిందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ మోడల్ స్కూలుకు నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రిన్సిపాల్ పర్యవేక్షణ తప్పనిసరి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మశ్రీతో పాటు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన గణపతి, ధ్వజస్తంభ ప్రతిష్ట

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని చెలిమిరోడ్ సీతారామాంజనేయ ఆలయంలోని సన్నిధిలో ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు మూడు రోజులపాటు విద్యా గణపతి విముఖ విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆలయ చెలిమి జీర్ణోదరణ సంఘము, మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని బందారు శ్రీనివాసులు తెలిపారు. చివరి మూడవరోజు స్వామివారికి వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ అర్చకులు మోహన్ స్వామి చంద్రమౌళి స్వామి నిర్వహించారు. తదుపరి ప్రాణ ప్రతిష్ట, హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. వెయ్యి మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సుందరేశ్, లక్ష్మీనాథ్, రంగనాయకులు, వెంకట నరసింహులు, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

కాలువ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చొరవతో ముదిగుబ్బ మండలంలో పోవు హంద్రీ నీవ కాలువ మల్లమ్మ కొట్టాల దగ్గర ఉన్న టన్నెల్ నుండి, కృష్ణా జలాలను ముదిగుబ్బ మండలంలోని చెరువులను నింపడానికి కాలువ పనులు నిర్మాణం చేపట్టేందుకు టీడీపీ నాయకులు అధికారులు కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కాలువ నుంచి ముదిగుబ్బ చెరువు, ద్వారా వడ్డన్నకుంట నుండి కుడివైపున వలిమి చెర్లోపల్లి, నంకేపల్లి చెరువులకు, వడ్డన్నకుంట నుండి జిల్లేడు బండ వాగులోకి అటు నుండి ఎడమవైపుకు సప్లై ఛానల్ ద్వారా గుంజేపల్లి చెరువుకు, బ్రహ్మదేవరమర్రి చెరువుకు హంద్రీనీవా జలాలను అందించుటకు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్‌డి ఈ ప్రసాద్ రావ్, మైనర్ ఇరిగేషన్ ఏఈ గురు ప్రసాద్ హెచ్ ఎన్ఎస్ఎస్ఏ ఈషబాన పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు

విశాలాంధ్ర-రొళ్ల : మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వికలాంగుల పెన్షన్ అందిస్తామని సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ జీ.కే ఈరన్న మాజీ జెడ్పీటీసీ వి.యం పాండురంగప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్,భరత్ యోగానంద్ పేర్కొన్నారు. బుధవారం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వచ్చినట అంగవైకల్య సదరం సర్టిఫికెట్లను రీ వెరిఫికేషన్ చేయటానికి కోసం లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని డాక్టర్ల వెరిఫికేషన్ తర్వాత ప్రతి ఒక్క పెన్షన్లను క్రమబద్దీకరిస్తామని చెప్పారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: సర్వ శిక్షణ అభియాన్ కింద కొత్తచెరువు మండలంలో బాబావాలి సిఆర్ఎంటి గా పనిచేస్తూ ఇటీవలే గుండెపోటుతో ఆయన మృతి చెందాడు. మృతుని కుటుంబానికి సత్యసాయి భక్తురాలైన సుందరవల్లి, సహచర్ల సహకారంతో రూ.18 వేలు అందించడంతో ఈ మొత్తాన్ని డీఈఓ కార్యాలయం వద్ద డీఈఓ కృష్ణప్ప, ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన వాటిని త్వరగా వచ్చేటట్లు చూస్తామన్నారు. సర్వ శిక్ష పిడి దేవరాజు, సూపర్డెంట్ బలరాముడు, హెచ్ఎం శ్రీకాంత్, జయరాం, భాస్కర్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-కదిరి: మున్సిపల్ పరిధిలో యువతి అదృశ్యంపై తన తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం వివర్స్ కాలనీలో నివాసముండే ఏ.అదినారాయణ కుమార్తె ఏ.లక్ష్మి టౌన్‌లో క్లాక్ టవర్ అపోలో మెడికల్ స్టోర్‌లో స్టోర్ కీపర్‌గా పని చేస్తు ఉండేదని మంగళవారం ఇంటికి రాకపోవడంతో రామాపురానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు పవన్ కళ్యాణ్ తన కూతురును తీసుకుని వెళ్లాడనే అనుమానం ఉన్నదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

పరిశ్రమ ఏర్పాటులో ఉద్యమ్ పత్రం కీలకం

విశాలాంధ్ర-కదిరి టౌన్: వ్యాపార, పరిశ్రమల స్థాపనలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం చాలా కీలకమైనదని పరిశ్రమల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్, పరిశ్రమల ఏర్పాటుపై బుధవారం స్థానిక ఖాద్రి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆర్డీవో ఆఫీసు ఏఓ రవికుమార్, పరిశ్రమల శాఖ విస్తరణ అధికారులు సంజీవరాజు, దుర్గేష్, ఓబులేసులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాంప్ ప్రోగ్రామ్ లో భాగంగా చేపట్టామన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం ఔత్సాహిక, వ్యాపార, పారిశ్రామికవేత్తలకు చాలా ఉపయోగకరమైనదన్నారు. వ్యాపార, పరిశ్రమల స్థాపన లో ఉద్యమ్ ఆధారంగానే బ్యాంక్‌లు రుణాలు, పరిశ్రమల శాఖ నుండి వచ్చే సబ్సిడీలు లభ్యమౌతాయన్నారు. ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం నుంచి వచ్చే అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. సరైన అవగాహన లేక దళారులను నమ్మి వేల రూపాయలు నష్టపోతున్నారు. చాలా సులభతరమైన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కోసం ఔత్సాహికుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. కదిరిలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 150 మంది హాజరయ్యారు. 45 మందికి అక్కడికక్కడే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేశామన్నారు. మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సంచార జాతుల విముక్తి దినోత్సవానికి తరలిరండి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇడగొట్టు వీరాంజనేయులు పిలుపునిచ్చారు. సంచార జాతుల విముక్తి దినోత్సవంపై స్థానిక సుందర కాలనీలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ... పుట్టపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.ఎం.శేఖర్ స్వామి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి వడ్డెర, కుమ్మరి, తదితర కుల వృత్తులదారులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నంపల్లి రంగారెడ్డి, సుదర్శన్, మేకల వెంకట రమణ, ఆకుతోటపల్లి క్రిష్టప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆయకట్టు వినియోగదారుల సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని చెరువు ఆయకట్టు వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులతో ఇన్చార్జ్ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జల వనరుల పెంపొందించడం కోసం ఉపాధి హామీ పథకం పరిధిలోని చిన్న నీటి కుంటలు ఫారం పండ్ల వర్షపు నీరు భూగర్భ జలాలుగా మార్చుటకు అలాగే చిన్నచిన్న నీటి కట్టలు చెక్ డ్యామ్ లను నిర్మించుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని అలాగే పాడైపోయిన చెక్ డాంలను మరమ్మత్తులు, చెరువు పూడికతీత ఫీడర్ ఛైట్లు పిల్ల కాలువ ద్వారా చెరువులకు నీటిని మళ్లించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జూనియర్ ఇంజనీర్ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్,పవిత్ర, వీఆర్వోలు త్యాగరాజుస్వామి, రామప్ప,చెరువు ఆయకట్టు వినియోగదారుల సంఘం అధ్యక్షులు నిరంజన్,రాజు, హనుమంతరాయప్ప, తిప్పేస్వామి, జంపన్న, దుమానప్ప, నవీన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, ఆగస్టు 2025

కష్టాల కడలిలో గొర్రెల మంద కాపర్ల బ్రతుకులు

విశాలాంధ్ర-అమరాపురం: మండలం, శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లోని వ్యాప్తంగాయాదవ కులస్తులు గలరు అందులో భాగంగా అమరాపురం, మండలంలో చాలామ ంది యాదవ కులస్తులతోపాటు ఇతర కులస్తులు కూడా నూటికి 80% మంది గొర్రెలను మేపు కుంటూ అక్కడక్కడ పొలాల్లో గొర్రెల మంద వేసుకుంటూ రాత్రనకా పగలనకా వర్షం వచ్చి నా వాగులు పారిన ఎండ కాసిన పొలాల్లోనే రాత్రి వేళల్లో దేరాలు వేసుకొని చిన్న,చిన్న గొర్రె పిల్లలకు వలలు వేసుకొని రాత్రంతా పొలాల్లోనే నిద్రిస్తూ ఉదయం లేవగానే గొర్రెలను పొలం వెంబడి తిప్పుకుంటూ వాటిని మళ్లీ సాయంత్రం వారు ఏర్పాటు చేసుకున్న స్థావరాలకు చేరుకొని కొన్ని నెలల పాటు అక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకోవడం గొర్రెల కాపరులకు ఆనవా యితీగా మారింది. రైతుల పొలంలో నెలల తరబడి గొర్రెల మందలు వేసుకొని రైతులు ఇచ్చిన బియ్యం రాగి గింజలు డబ్బులను వారి నుండి తీసుకొని అక్కడే దేరాలు వేసుకుని నెలల తరబడి స్థిర నివాసాలు ఏర్పరచుకొని ఉదయం సాయంత్రం పూట గొర్రెల కాపరులకు వంట వార్పు చేసుకుని తిని అక్కడే గొర్రెలకు కాపలా గా గొర్రెలకు నలు దిక్కుల్లో గొర్రెల కాపరులు కాపలాకాస్తుంటారు. ఆసమయాల్లోచీకటి మబ్బు ల్లో ఎలుగుబంట్లు చిరుతపులు విషపురుగులు లాంటి విష జంతువుల ను కూడా లెక్క చేయక రాత్రి వేళలో కాపర్లు సరైన నిద్ర లేక కంటికి రెప్పలా గొర్రెలను కాపాడుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న గొర్రెల కాపరులకు ప్రభుత్వాలు చేయూతనివ్వక పోవడం చాలా దురదృష్టకరం. రాత్రి వేళల్లో గొర్రెలను కాపలా కాసే క్రమంలో గొర్రెల మందపై చిరుత పులుల దాడి చేయడం, అదేవిధంగా దొంగల ముఠా గొర్రెలకాపరులను బంధించి గొర్రెలను తీసుకెళ్లడం, అలాంటి సంఘటనలు కో కొల్లలుగా జరుగుతూ ఉంటా యి. ఇది ఇలా ఉండగా గొర్రెలను కాపర్లు కాపలాకాచు చోట రాత్రి వేళల్లో పాము కాటుకు విషపురుగులకు బలై ఎంతోమంది గొర్రెల కాప రులు మృత్యు వాత పడ్డ సంఘటనలు కూడా కోకొల్ల లుగా ఉన్నాయి. ఇలాంటి వారిని ఆదు కోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు గొర్రెల కాపరులు బహిరంగంగా వాపోతు న్నారు. రాత్రి వేళల్లో పొలాల్లో గొర్రెల మంద ఏర్పాటు చేసుకోవడానికి వర్షం వస్తే నానకుం డా టార్పాలియన్లుగాని,చిన్న చిన్నగొర్రె పిల్లలకు వలలుగాని, గొర్రెల కాపరులు ప్రాణాలను రక్షించుకోవడానికి లైసెన్స్ కలిగిన ఆయుధాలు కానీ ప్రభుత్వం వారికి పంపిణీ చేసి చీకట్లో మగ్గుతున్న వారి జీవితాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వాలు చేయూ తని వ్వాలని మడకశిర నియోజకవర్గంలోని గొర్రెల కాపర్లు, గొర్రెలను మేపుకొని వాటిని పోషిం చుకుంటూ జీవనం సాగిస్తున్న గొర్రెల యజమా నులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గం వ్యాప్తంగా ముఖ్యంగా యాదవ కులంలోని వేలాది కుటుంబాలు తమ కుల వృత్తినే దైవంగా భావించి ఒక్కొక్క కుటుం బాలు వంద నుంచి 2000,3000, గొర్రెల వరకు గొర్రెలను సంరక్షించుకుంటూ వాటి మే తా, నీళ్ల కోసం, గొర్రెల కాపర్లు తమస్వగ్రా మాలు వదిలి సంవత్సరం పాటు కర్ణాటక రాష్ట్ర ం, మండ్య, మైసూర్, మడికేరి ,హాసన్ భద్రా వతి, ధర్మస్థలం,హొ సపేట, కూడ్లీ, తదితర ప్రాంతాలకు వలసలు వెళ్లి మళ్లీ సంవత్సరం తర్వాత తమ తమ స్వగ్రాలకు చేరుకుని వారం పది రోజులపాటు ఉండి మళ్ళీ యథా విధంగా వలసలు తింటారు. వలసలు వెళ్లిన మధ్యకా లంలో స్వగ్రామంలో వలసలు వెళ్ళిన కుటుం బంలో ఏదైనా జరిగిన ఎవరైనా మరణించిన సుదూరం నుంచి రావడానికి రెండు రోజులు మూడు రోజుల పాటు సమయం పడుతుందని అలాంటప్పుడు కూడా గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ గమ్యస్థానాలకు చేరు కుంటుంటామని పలువురు వలస వెళ్లిన గొర్రెల కాపర్లు తాము అనుభవిస్తున్న కష్టాలను ఇబ్బం దులను సహచర కాపర్లకు చెప్పుకుంటూ పలు వురు కాపర్లు బాధపడుతున్నట్లు కాపర్లు బహి రంగంగా చర్చించుకుంటుంటారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాలు గానీ అధికారులు కానీ స్పందించి ఇలా రకరకాలుగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా గొర్రెల మంద కాపర్లు, గొర్రెల కాపరులు దశాబ్దల కాలంగా చీకటిలోనే మగ్గుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకొని వారికి ప్రభుత్వం చేయూతనందించి వారికి అవసరమైన పనిముట్లతో సహా వారి ప్రాణ రక్షణ కోసం వారికి అవసరమైన ఆయుధాలకు లైసెన్సులను మంజూరు చేసి ఆదుకోవాలని నియోజకవర్గంలోని గొర్రెల మంద కాపర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం భూమిని గుర్తించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండ లంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండ గా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కంబదూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందుబాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంతలోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, డిఐ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బలవంత భూ సేకరణ ఆపండి

విశాలాంధ్ర-ధర్మవరం: బలవంతపు భూ సేకరణను వెంటనే ఆపాలని, అక్రమ అరెస్టు లను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఎం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహిస్తూ ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ హెచ్ భాష మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసోల్ కార్పొరేట్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంత భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కరేడు గ్రామ రైతులు ప్రజలకు సంఘీభావంగా ఏపీ రైతు సంఘం నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు వారిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. అదే విధంగా రైతుల సమ్మతి లేకుండా కార్పొరేట్ కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేపట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ, అయుబ్ ఖాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: వికలాంగుల కుటుంబంలో తీరని బాధని మిగులుస్తూ వారి ఆవేశానికి రాష్ట్ర ప్రభుత్వం గురవుతుందని సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ అన్నారు. పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్ధించాలని మున్సిపల్ ఆఫీస్ ముందు వికలాంగులకు అర్జీలు రాస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల కొన్ని వేల పింఛన్లు తొలగిస్తూ నోటీసులు ఇవ్వడం జరిగిందినీ ఈ కారణంగా వేలమంది వికలాంగుల కుటుంబంలో తీరని బాధని మిగిలిస్తూ, వారి ఆవేశానికి రాష్ట్ర ప్రభుత్వం గురవుతోందినీ మండిపడ్డారు.ఏ వికలాంగుల పింఛన్లు అయితే తొలగించారో అవి వెంటనే పునరుద్ధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు వైటి చెరువు రమేష్, తిమ్మప్ప, వెంకీ వికలాంగులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికే పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ఉరవకొండ: రైతులు సమస్యలు పరిష్కారానికే పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం ఉరవకొండ మండలం, రాయంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో వ్యవసాయ అధికారి పలు సమస్యలపై చర్చించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, ఇన్సూరెన్స్‌లో వచ్చే సమస్యల గురించి రైతులతో చర్చించి అవగాహన కల్పించారు. వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆస్పత్రికే పరిమితమైన అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిర్వహించిన అవగాహన ర్యాలీ ఆస్పత్రి ఆవరణానికే పరిమితి కావడంతో మండల కేంద్రంలోని ప్రజలు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల,దోమల నివారణ పై పుర వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది ఆస్పత్రి ఆవరణంలోనే ఫ్లెక్సీలు ప్రదర్శించి ఫోటోలు దిగి కార్యక్రమం ముగించారు. పదుల సంఖ్యలో సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఉన్నాకాని గ్రామంలో ఎలాంటి ర్యాలీ,అవగాహనా కార్యక్రమం నిర్వహించలేదు. ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల నివారణ చర్యల కొరకు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యాక్రమాన్ని చేపడితే, స్థానిక సిబ్బంది మాత్రం చడీచప్పుడు లేకుండా చేయడం ఏంటని ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

ఆకస్మికంగా గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో ఉన్న రొళ్ల శాఖా గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ,కార్యదర్శి శ్రీమతి పి.రమ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సంబందించిన పలు రికార్డులు ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ పన్ను వివరాలను అడిగి తెలుసుకొని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే వసూలు చేయుటకు కృషి చేయాల న్నారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయ పనితీరు గ్రంథాలయంలో అందు బాటులో ఉన్న పుస్తకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఇంచార్జ్ గ్రంథాలయాధికారి బి.శ్రీనివాసులు సిబ్బంది గోపాల్, రాజు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం , బ్లెకింగ్ వర్శిటీ (స్వీడన్) సంయుక్తంగా కలిసి ఇంటి గ్రేటెడ్ కోర్సులను అమలు చేస్తున్న కోర్సులలో బుధవారం సిఎస్సి విభాగానికి ఒక అడ్మిషన్ జరిగినట్లు డైరెక్టర్ ఆచార్య పి.సుజాత తెలిపారు. సిఎస్సి 2 ఈసీఈ -07 సీట్లు మిగిలిన ఉన్నాయని, ఈ మిగిలిన సీట్లకు స్పాట్ రిజిస్ట్రేషన్స్ అవకాశం కల్పిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు , రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తెలిపారు. వివరాలకు జేఎన్టీయూ డైరెక్టర్ పారన్ అఫైర్స్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. విదేశాల్లో ఉద్యోగం సంపాదించడానికి ఇక్కడ విద్యార్థులకు గొప్ప సువర్ణ అవకాశమని ఉపకులపతి తెలిపారు. ఈ కోర్సు చదవడానికి సంవత్సరమునకు రూ.లక్ష 50వేలు కోర్సు ఫీజు ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రమణీయం ఆది చెన్నకేశవుడి రథోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల గ్రామంలో ఆది చెన్నకేశవస్వామి రథోత్సవం అశేష భక్తుల మధ్య రమణీయంగా సాగింది. బుధవారం ఆలయ ఈవో కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివార్ల ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. ఉదయం పల్లకి సేవ, మడుగుతేరు, ఉట్ల ఉత్సవం నిర్వహించారు. అనంతరం రథోత్సవానికి ప్రత్యేక పుష్పాలతో అలం కరణ చేసి పూజలు చేసి రథాన్ని ప్రారంభించారు. ఆలయం ముందు నుంచి రథాన్ని లాగి ఊరేగించి యథాస్థానంలో ఉంచారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. బుధవారం బొమ్మన హాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు దోమల పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి పర్వీన్ భాను రెండవ బహుమతి రేష్మ మూడవ బహుమతి పొన్నూరు వలికి వైద్య సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు శివరాజ్, మలేరియా కార్యకర్త భీమా, ఏఎన్ఎం భాగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు తొలగించడం అన్యాయం

విశాలాంధ్ర - గుడిబండ : అన్ని అర్హతలు ఉన్న సదరం క్యాంపులో అర్హత లేనట్లు చూపించి వికలాంగుల పెన్షన్లను తొలగించడం తీరని అన్యాయ మని మండల వైసిపి కన్వీనర్ యంజార్ గౌడ్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్,కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తొలగించిన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని బుధవారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని వికలాంగులతో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో నాగరాజు నాయక్ అందిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామచంద్ర ఎస్. రాయపురం రాయుడు, గిరిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-అగళి : 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ

తహసీల్దార్ గా పురస్కారం అందుకొన్న తహసీల్దార్ సుబ్బారావు ఆర్ ఐ చంద్రశేఖర్ వీఆర్వో నరసింహమూర్తి, విఆర్ఏ మంజునాథ్, సబ్ ఆర్డినేటర్ రాజులను బుధవారం టిడిపి నాయకులు జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ ఘనంగా సన్మానించారు. ఉత్తమ తహసీల్దార్‌గా సేవలు అందించిన సుబ్బారావు తోపాటు అందరికి పెనుకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ రెవిన్యూ కార్యాలయంలో వారికి పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కరించి మండల ప్రజలతో మమేకమైన తహసీల్దార్ సుబ్బారావు ఉత్తమ అధికారిగా గుర్తించి ఉత్తమ అవార్డులు అందిందని వారి సేవలను కొనియాడారు.

పంట నష్టం వివరాలను నమోదూ...

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలంలో గరుడ చేడు, మీన్లపల్లి , బిదు రుకొంతం గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న టువంటి వేరుశనగ పంటను శ్రీమతి పద్మజ ఏడిఏ రాయదుర్గం, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణ్ దుర్గం శాస్త్రవేత్తలు శిరీష, యుగంధర్, హరిణి పరిశీలి ంచారు. పంట పూర్తి నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదిక తెలియజే యడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి జగదీష్, రైతుకి సేవా కేంద్రం సిబ్బంది అశోక్ పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో నెంబర్1 పాఠశాలలో బుధవారం డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమల వల్ల సంక్రమించే మలేరియా, డెంగీ, మెదడువాపు, చికెన్ గున్యా, బోదకాలు వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్ మాప్ అప్‌లో భాగంగా ఈనెల 12వ తేదీ స్కూలుకు హాజరు కాని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. టిటీ వ్యాక్సినేషన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ప్రధానోపాధ్యా యులు కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి ఏఎన్ఎం స్వర్ణలత ఎం.ఎల్.హెచ్. శ్వేతామాధురి, పాల్గొన్నారు.

ఎఫ్ఏవన్ ప్రశ్నపత్రాలు పరిశీలన

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రంగనహళ్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అసెస్మెంట్ ప్రశ్నపత్రాలను బుధవారం ఎంఈఓ శ్రీధర్ పరిశీలించారు. పాఠశాలకు హాజరై విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రార్థనలో పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను టూల్ వారీగా జవాబులు కేటాయించిన మార్కులు మొదలైనవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులందరూ ఎఫ్ ఏ వన్ అసెస్మెంట్ పుస్తకాలను మూల్యాంకనం చేసి 25వ తారీకు లోపల సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం రొళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి ఎఫ్ఏ వన్ పరీక్ష తీరును పరిశీలిం చారు. విద్యార్థులు ఉపాధ్యాయ రిజిస్టర్లు రికార్డును పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి రుచి చూశారు.

పెనుకొండ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌కి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజక వర్గం టీడీపీ నాయకులు వడ్డే శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర వడ్డెర సాధికార సమితి కార్యదర్శి పరిగి వడ్డే హనుమయ్య, పెనుకొండ మార్కెట్ యార్డ్ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నికైన శ్రావణి పల్లవ రాజు ని బుధవారం గుట్టూరు లోని వారి నివాసం లో కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శెట్టిపల్లి వడ్డే మంజునాథ్ ,వడ్డే శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఆర్‌డీటీని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర-శింగనమల : ఆర్‌డీటీని పరిరక్షించుకుందామని ఎఫ్‌సి ఆర్ఐని పునరుద్దరించాలని ఎంహెచ్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు టి ఏసయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఎంహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగన్న ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల నల్లప్ప నియోజకవర్గ అధ్యక్షులు టి.ఏసయ్య నియోజకవర్గం ఉపాధ్యక్షులు జి మనోహర్ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కల్పతరువుగా ఉన్న ఆర్టీసీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఐని పునరుద్ధరి ంచాలని డిమాండ్ చేశారు.

భయాన్ని వీడితేనే విజయ స్వప్నం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: భయాన్ని వీడితేనే విజయ స్వప్నాలను కైవసం చేసుకోగలరని భారతీయ నవలా రచయిత , స్క్రీన్ రైటర్, దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. బుధవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థుల మార్గదర్శకం, సందేహాల నివృత్తికి యండమూరి వీరేంద్రనాథ్ పరిష్కార మార్గాలను చూపుతూ అవగాహన సదస్సు నిర్వహించారు. యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకా నాథ్, వైస్ చాన్సలర్ (ఇంచార్జి) డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను సామరస్యంగా నిర్వహించండి

విశాలాంధ్ర-శింగనమల : వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సామర స్యంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ శింగనమల, గార్లదిన్నె, నార్పల, మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్ణయించిన షరతుల మేరకు అనుమతులు తీసుకొని సామరస్య పూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నంజుండప్ప మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని వలస గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు గాజుల నంజుండప్ప అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న అమరాపురం మండలం సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, నంజుండప్ప ఇంటికి వెళ్లి అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంజుండప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. తదనంతరం నంజుండప్ప మృతి పట్ల తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేస్తూనంజుండప్ప ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆ దేవుని ప్రార్థించారు.

మినుము పంట సాగు రైతుకు లాభదాయకం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని వెలిచెలిమల,గొకనపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ సాగు చేయని రైతులు అంతర పంటగా మినుము పంటను సాగుచేయడం లాభదాయకని తెలిపారు. వెలిచెలిమల, గొకనపల్లి, వంకమద్ది, ధనియానిచెరువు, దిగువతూపల్లి మొత్తం ఐదు క్లస్టర్లలో 125ఎకరాలలో క్లస్టర్ ప్రదర్శన కింద మినుము పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు.పంటను సాగుచేస్తున్న పొలాలను సందర్శించి విత్తన శుద్ధి దశ నుండి పంట కోత వరకు రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు విజయ్ కుమార్, చంద్రమోహన్ రెడ్డి, వేణుగోపాల్ తో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది కుమారి. రాధ పాల్గొన్నారు.

బార్ లైసెన్స్ దారులు రుసుము చెల్లించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం ప్రొహిబిషన్ పరిధిలోగల బార్ల లైసెన్సుదారులు ఆరు సులభ వాయిదాలలో రుసుమును చెల్లించాలని అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో నూతన బార్లకు సంబంధించిన విషయాలను పాత బార్ల లైసెన్స్ దారులకు, ఏ ఫోర్ షాప్ లైసెన్స్ దారులకు, కొత్తగా బార్లకు వేయదలచిన అభిలాష పరులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ల లైసెన్స్ కొరకు పలు విషయాలను, వాటికి సంబంధించిన రుసుము వివరాలను తెలియజేశారు. ఇంతకు మునుపు బ్రీడింగ్ పద్ధతిలో ఉండేదని, కానీ నేడు ప్రభుత్వ ఆదేశాల మేరకు లాటరీ పద్ధతిలో రావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అదనంగా మూడు గంటలు అనగా 10 గంటల నుండి 12 గంటల వరకు అధిక సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంతకు మునుపు ఏ ఈ ఆర్ టి ఎప్పటికప్పుడు చెల్లించే వారిని ప్రస్తుతం రెండు నెలల వరకు వెసులుబాటు వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్ ఉండవలసిన అవసరము లేదు అని, ప్రతి వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేసుకోవచ్చునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ధర్మవరమునకు సంబంధించి మూడు బార్లకు మున్సిపాలిటీకి మూడు కిలో మీటర్ల లోపు పెట్టుకొని అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రతి బార్ అప్లికేషన్ కు రూ .5,10,000 , ఒక సంవత్సరముకు గాను 55 లక్షలు గా ఫీజు చెల్లించాలని తెలిపారు. ఈనెల 26వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ నరసింహులు, ధర్మవరం సిఐ చంద్రమణి పాల్గొన్నారు.

వీఆర్వో కుమారస్వామిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల : బుక్కరాయసముద్రం మండలం జంతలూరురెవిన్యూ సర్వేనెంబర్ 276 భూమిని 170 ఎస్సీ కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కేటాయించిన భూమిని అక్రమంగా దౌర్జన్యంగా వీఆర్వో భార్యపై ఐదు ఎకరాల విస్తీర్ణం వీఆర్వో కుమారస్వామి అనే వ్యక్తి జంతలూర్‌కి వీఆర్వోగా ఉన్నప్పుడు ఆన్లైన్లో ఎక్కించుకొని జంతలూరు గ్రామ ఎస్సీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, ఎస్సీలు, మాట్లాడుతూ విఆర్వో కుమార స్వామి నన్నెవరూ ఏమి చేసుకోలేరు అంటున్నారని ఎన్నిసార్లు దళితసంఘాల నాయకులు అదే విధంగా దినపత్రికలలో సోషల్ మీడియా మాధ్యమాలలో ఆయన చేసిన అవినీతి అక్రమాలను వెలుగులోకి తెచ్చినప్పటికీ ఇంతవరకు వీఆర్వో కుమారస్వామిని ఎందుకు తాసిల్దార్ కార్యాలయానికి పిలిపించలేదని, మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి కుమార స్వామి భార్య పేరుతో ఉన్నటువంటి ఐదు ఎకరాల భూమిని ఆన్లైన్ తొలగించాలన్నారు. తొలగించకపోతే జంతలూరు గ్రామ ఎస్సీలు దళిత గిరిజన ప్రజాసంఘాలు కలిసి బుక్కరాయసముద్రం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

చినుకు పడితే.. అడుగు వేయలేం..!

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పాలకులు మారుతున్నా.. రహదారులు మాత్రం అభివృద్ధి చెందడం లేదని ఆ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు ఈ దారుల్లో నడవాలంటే అడుగుతీసి అడుగు వేయ లేని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ, సిద్ధరాంపురం, దర్గా హొన్నూర్, ఉంతకల్, దేవగిరి, తదితరగ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల సిమెంట్ రహదారులు ఉన్నా ఇరువైపులా ఎత్తుగా మట్టి తోలడంతో ఇళ్లలోని వాడకపు నీరు రహదారి పైకి చేరి బురదమయంగా మారుతోంది. దీనికి తోడు రహదారి పక్కన మురుగు కాలువలు లేక నీరంతా రోడ్డుపైనే నిలిచిపోతుంది. దీనివల్ల దుర్వాసన, దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతు న్నారు. బురద రోడ్లపై వృద్ధులు, పిల్లలు జారిపడిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి దారుల్లో ఎంతకాలం నడవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు తొలగించి కనీసం బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవు. దీనిపై పంచాయతీ కార్యదర్శి లను వివరణ కోరగా.. రోడ్లపై మురుగు నీరు నిల్వలేకుండా చేస్తా మని, బ్లీచింగ్ చల్లిస్తామని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయసాగు అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు. తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అసి స్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామ హేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలంలో 193 వికలాంగుల పెన్షన్లను తొలగించినందున ,తొలగించబడిన వికలాంగుల పెన్షన్ దారు లు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఎంపీడీవో నరేష్ కృష్ణ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, ప్రభుత్వం అనర్హులను తొలగించి అర్హులైన వారికి పరీక్షలు నిర్వహించి పెన్షన్ పునరుదించాలన్నారు. పుట్టుకతో వికలాంగుల పెన్షన్ కూడా తొలగించారని అట్టివారికి వెంటనే పెన్షన్ పునరుదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తొలగించబడ్డ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

నరసమ్మ పార్థివ దేహానికి నివాళి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడూరు పంచాయతీ గ్రామంలో మంగళవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మాతృమూర్తి నరసమ్మ స్వర్గస్తులయ్యారు, విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆమె పార్థీవదేహానికి నివాళులు అర్పించారు, ఈ నేపథ్యంలో బుధవారం బహుజన చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్ట్ అడ్వకేట్ శివరామకృష్ణ, ఆయనతోపాటు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీచ్చిగానిపల్లి రామాంజి, నాగార్జున, రామదాస్, హనుమంతు, రాజశేఖర్ తదితరులు నరసమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

ముదిగుబ్బలో వైభవంగా కృష్ణాష్టమి ఊరేగింపు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో బుధవారం కృష్ణాష్టమి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది మూడు రోజులుగా స్థానిక బస్ షెల్టర్ నందు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ భగవాన్ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తాసిల్దార్ నారాయణ స్వామి, అర్బన్ సీఐ శివ రాముడు, రూరల్ సిఐ శ్యామ్ రావు హాజరయ్యారు, మెయిన్ రోడ్డు దొరిగిల్లు రోడ్డు, తదితరపుర వీధుల గుండా ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

పింఛన్లు తొలగించడం అన్యాయం

విశాలాంధ్ర-గుడిబండ: అన్ని అర్హతలు ఉన్న సదరం క్యాంపులో అర్హత లేనట్లు చూపించి వికలాంగుల పెన్షన్లను తొలగించడం తీరని అన్యాయమని మండల వైసిపి కన్వీనర్ యంజార్ గౌడ్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్,కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తొలగించిన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని బుధవారం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని వికలాంగులతో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో నాగరాజు నాయక్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 117 మంది వికలాంగులకు పెన్షన్లు తొలగించడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామచంద్ర ఎస్. రాయపురం రాయుడు, గిరిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రజలు విష జ్వరాలపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు అర్చన యోగేష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని హనుమాన్ కూడలిలో ఎంపీపీ పాఠశాలలో ప్రభుత్వ హెూమోపతీ ఆధ్వర్యం లో విద్యార్థిని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అర్చన యోగేష్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా ఉండటానికి మరియు టైఫాయిడ్, డెంగ్యూ మరియు మలేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో పిల్లలకు మాత్రలు వేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, ఇళ్ల చుట్టూ పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి నివారణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.